بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 12.01.2024 (Telugu)**

# ఉహద్ యుద్ధ పరిస్థితులు, సంఘటనల ప్రస్తావన
# ప్రపంచ యుద్ధం నుండి తప్పకొనుటకు దుఆ పిలుపు

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 12.01. 2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ الرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ
نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఉహద్ యుద్ధంకు సంబంధించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన జరుగుతుండెను.

దీని గురించి మరిన్ని వివరాలు ఇట్లు గలవు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలలో అందరికంటే ఎక్కువగా శత్రువులకు దగ్గరగా ఉండిరి. అప్పుడు వారితో 15 మంది నిలకడగా ఉండిరి. 8 మంది ముహాజిర్లు కాగా ఏడుగురు అన్సార్ అనుచరులు. మరికొందరు ఇట్లనిరి. వారి స.అ.స. వద్ద 30 మంది స్థిరంగా నిలబడిరి. నా ముఖం వారి స.అ.స. ముఖం ముందట ఉండాలని, నా ప్రానం వారి స.అ.స. ప్రాణం ముందట ఉండవలెను, వారు స.అ.స. సురక్షితంగా ఉండానలి నా ప్రాణం త్యాగం కావలెనని అందరు అనేవారు. నిలకడగా ఉండేవారి అనుచరుల సంఖ్య వివిధ కథనాలలో భిన్నంగా ఉన్నది. దీనికి కారణం ఏమనగా అనుచరుల సంఖ్య పరిస్థితిని బట్టి మారుతుండెను. 15 మందిని చూసిన వ్యక్తి 15 అని చెప్పగా ఎవరు ఎందరిని చూశారో వారు అంతే సంఖ్య చెప్పారు. అనుచరులు వారి స.అ.స. చుట్టు చేరుకునేవారు. కాని శత్రువుల దాడుల వలన వలయంను వీడి మరల దూరమై, మరల గుమికూడేవారు. సారాంశమేమనగా అనుచరులు స్థిరత్వంను ప్రదర్శిస్తుండిరి. మరణిస్తాననే భయం ఎవరికి లేకుండెను. ఉహద్ యుద్ధంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో మరణంకై బైఅత్ తీసుకున్నారనే కథనం కూడ గలదు. బైఅత్ చేసిన అదృష్టవంతుల సంఖ్య ఎనిమిది అని చెప్పబడెను. వారిలో ఒక్కరుకూడ ప్రాణాలు కోల్పోలేదు.

ఉహద్ యుద్ధంలో అనుచరుల స్థిరత్వం, త్యాగస్ఫూర్తిని ప్రస్తావిస్తు హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు ఉన్నటువంటి అనుచరులు త్యాగస్ఫూర్తిని చూపించిన ఉదాహరణ ప్రపంచంలో మరెక్కడ కనిపించదు. వీరు దీపపు పురుగుల వలె వారి స.అ.స. చుట్టు తిరుగుతుండిరి. వారి స.అ.స. కొరకు తమ ప్రాణాలతో చెలగాట మాడుతుండిరి. వచ్చే ప్రతి దాడిని అనుచరులు తమపై తీసుకొని, వారి స.అ.స.ను రక్షించేవారు. అదే సమయంలో శత్రువులపై కూడ దాడి చేసేవారు. త్యాగధనులైన ఈ కొద్ది అనుచరులు ఈ పెద్ద వరదను

ఎంత వరకు తట్టుకునేవారు. నలువైపుల నుండి వస్తున్న శత్రువుల భయంకరమైన దాడులు జరుగుతుండెను. శత్రువుల ప్రతి దాడి ముస్లింలను చాలా వెనక్కి నెట్టుతుండెను. కాని ఏమాత్రం శత్రువుల దాడులు తగ్గినచో ముస్లింలు మరల యుద్ధం చేస్తూ పోరాడుతు తమ ప్రియమైన నాయకుని చుట్టు గుమికూడేవారు.

అబద్ధం చెప్పడంను లేదా తప్పుగా మాట్లాడటాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మబద్ధమని చెప్పారని క్రైస్తవులు ఆరోపిస్తుంటారు. ఈ నిరాధార ఆరోపణకు సమాధానమిస్తు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మా నాయకులు, అధినేత పవిత్రులు, గౌరవనీయులు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప ఆదర్శం ఇచట నిరూపితమగుతుంది. అదేమనగా ఏ మాటను దాచుకొనుటను (తౌరియా:మనసులో ఒక విషయాన్ని దాచుకొంటూ నోటితో మరో విషయం మాట్లాడుట. భావార్థాలు గల మాటలు మాట్లాడుట) మీ యుసూ చిన్న పిల్లల వలె జీవితాంతం వాడినారో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాధ్యమైనంత వరకు దాని నుండి దూరముండవలెనని ఆదేశించారు. ప్రవక్తల నాయకులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధంలో ఒంటరిగా ఉన్న పరిస్థితిలో నగ్న ఖడ్గాల ఎదుట నేను ముహమ్మద్‌ను, నేను అల్లాహ్ ప్రవక్తను, నేను అబ్దుల్ ముత్తలిబ్ మనవన్ని అని ప్రకటించిరి. కాని మీ యుసూ మాత్రం వణుకుతు, భయపడుతు వాస్తవ విరుద్ధంగా తమ శిష్యులకు ఇట్లు బోధిస్తుండెను. నేను యుసూనని ఎవరికి చెప్పకండి. యదార్థమేమనగా ఇలా చెప్పినను అతణ్ణి ఎవరు హత్య చేసేవారు కాదు.

ఉహద్ యుద్ధంలో పతాకం పట్టుకున్న హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి) జెండాను రక్షించు హక్కును గొప్పగా చెల్లించారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఏ చేతితో హజ్రత్ ముస్అబ్ (రజి) జెండాను పట్టుకొనిరో ఆ చేయ్యిని ఇబ్నె ఖమిఅ కోస్టివేసెను. కనుక హజ్రత్ ముస్అబ్ (రజి) పతాకంను రెండవ చేతితో పట్టుకొనిరి. ఇబ్నె ఖమిఅ ఆ చేతిని కూడ కోసి వేసెను. తదనంతరం ముస్అబ్ (రజి) రెండు మొండి చేతులతో పతాకంను తమ యదకు ఆనించుకొనిరి. ఇబ్నె ఖమిఅ మూడవసారి దాడి చేసి బర్ఛీని వారి (రజి) యదలో గుచ్చిరి. బర్ఛీ విరిగిపోయెను. హజ్రత్ ముస్అబ్ (రజి) క్రింద పడిపోయిరి. తక్షణమే మరో ముస్లిం ముందుకు వచ్చి పతాకంను ఎత్తుకొనెను. కాని ముస్అబ్ (రజి) శరీర దారుఢ్యం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పోలి ఉన్నందున నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేశానని ఇబ్నె ఖమిఅ భావించెను. లేదా అతడు కేవలం మోసం చేయడానికి ఒక కుట్రతో ఇలాంటి ఆలోచన చేసి ఉండవచ్చును. మొత్తమ్మీద నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేశానని అతడు గట్టిగా అరిచెను. ఈ వార్తతో ముస్లింల మిగిలిన ధైర్యం కూడ తగ్గిపోయి వారి సమూహం పూర్తిగా చెల్లా చెదురైపోయెను.

ఇంతకుముందు ప్రస్తావించినట్లు ఉహద్ మైదానంలో కొన్ని క్షణాల నిర్లక్ష్యం వలన ఇస్లామీయ సైన్యం విజయం తర్వాత తాత్కాలికంగా ఓటమిని చవి చూసెను. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ చరిత్రలో ఉత్తమోత్తమ సైన్యాధికారిగా, సత్వరమే ఉత్తమ నిర్ణయాలు తీసుకొను అధినేతగా పేరు పొందిరి. మారుతున్న యుద్ధ పరిస్థితిని వారెంతో చక్కగా గమనించిరి. నాలుగు రెట్లు ఎక్కువగా ఉన్న సైన్యంను ఎదురించి బలహీనమైన, చెల్లాచెదురైన తన సైన్యంను రక్షించుకొనిరి. తద్వారా శత్రువు

ఇస్లామీయ సైన్యంను పూర్తిగా అణచివేయలేక పోయెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లామీయ సైన్య పతాకంను హజ్రత్ అలీ (రజి)కు ప్రసాదించిరి. తమ చుట్టు ఉన్న కొందరు అనుచరులు గల ఇస్లామీయ సైనిక చిన్న సమూహంతో యుద్ధం చేసి అన్యారాధకుల వలయం నుండి బయటికి వెళ్లే మార్గంను సుగమం చేసుకొని యుద్ధ మైదానంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అమరత్వ వార్తను విని ధైర్యం కోల్పోతూ చెల్లా చెదురైన ఇస్లామీయ సైన్యం వైపు ముందడగు వేసిరి. మక్కా అన్యారాధకులు ఇస్లామీయ సైన్యం తిరిగిపోకుండా తీవ్రమైన దాడులు మొదలు పెట్టిరి. కాని దైవ ప్రవక్త ఎంతో విజయవంతమైన తెలివితేటలతో చిన్న సైన్యంను గోలాకారంలో భుజంతో భుజం కలుపుకొని శత్రువుల దాడులను విఫలం చేస్తూ తెలియకుండానే పర్వతం వైపు వెళుతుండిరి. వీరిని చుట్టుముట్టుటకు శత్రువులు పూర్తి శక్తినుపయోగించిరి. కాని వారు సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువుల సమూహంను చీల్చుకొని మార్గం సుగమం చేసుకొనిరి.

ఉహద్ యుద్ధం సందర్భంన నిద్ర, కునుకు ఆవహించుకొన్న ప్రస్తావన కూడ లభిస్తుంది. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ (రజి), హజ్రత్ కాబ్ బిన్ అమర్ అన్సారీ (రజి) ఈ కునుకు వివరాలను అనగా ఈ కునుకు ద్వారా ఎలా అల్లాహ్ తఆలా ముస్లింలకు విశ్రాంతిని అందించెనో ప్రస్తావించారు. హజ్రత్ అబూతల్హా (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఉహద్ యుద్ధం రోజున నేను తల పైకి లేపి చూడగా ప్రతి మనిషి తల వంచుకొని తమ ఢాలు క్రింద వంగి ఉండెను. శత్రువుతో భీకర యుద్ధం జరుగుతున్న సందర్భంలో జాతి మొత్తం నిద్రలోకి జారుకొనుట ఏదో అనుకోకుంగా జరిగిన విషయం కాదు. ఇదొక అద్భుతమైన మహిమ.

మరో కథనం మేరకు ఉహద్ రోజున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకాశవంతమైన ముఖంపై ఖడ్గంతో 70 గాయాలు తగిలెను. కాని అల్లాహ్ తఆలా వాటి నష్టంతో వారి సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించెను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉన్న అనుచరుడు అత్యంత వీరునిగా భావించబడేవాడు. ఎందుకనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం చాలా ప్రమాదకర స్థానంలో ఉండేవారు. సుబ్‌హానల్లాహ్! అల్లాహ్ ఎంతటి గొప్పవాడు. ఉహద్‌లో చూడండి! ఖడ్గాల మీద ఖడ్గాలు పడుతుండెను. అనుచరులు భరించలేనంత భీకర యుద్ధం జరుగుతుండెను. కాని ఈ యుద్ధ వీరుడు రణరంగంలో వీరోచితంగా పోరాడుతుండెను. ఇందులో అనుచరుల తప్పిదమేమి లేకుండెను. అల్లాహ్ తఆలా వారిని క్షమించెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ధైర్య ఉదాహరణను చూపించు రహస్యం ఇందులో ఉండెను.

ఉహద్ యుద్ధ వివరాలను తర్వాత ప్రస్తావిస్తానని తెలిపిన తర్వాత కొందరు మృతుల సద్గుణాలను ప్రస్తావించి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని హుజూర్ ప్రకటించిరి. గాజా పాలస్తీనా ప్రాంతంలో మన అహ్మదీ సోదరుడు ముహమ్మద్ ఉకాష గారు కూడ వీరిలో ఉన్నారు. వీరిని క్రూరంగా కాల్చి చంపినారు. వారు సద్గుణాలను ప్రస్తావించిన తర్వాత హుజూర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి దుఆలకు వారి సంతానంను వారసులుగా చేయుగాక! వారి పిల్లలు, బంధువులు నిజమైన ఇస్లాం అయిన అహ్మదియ్యత్‌ను అర్థం చేసుకొందురుగాక! అనంతరం శాంతి,

భద్రతలను తిలకింతురు గాక!

వారి ప్రాంతంలో అల్లాహ్ తఆలా శాంతిని ఏర్పాటు చేయుగాక! క్రూరుని చెయ్యిని నిలువరించి, క్రూరుణ్ణి హతమార్చుగాక! ఇజ్రాయిల్ ఇప్పుడు లిబనాన్ సరిహద్దు వద్ద కూడ హిజ్బుల్లాహ్‌కు వ్యతిరేకంగా క్షేత్రం తెరుస్తున్నది. తద్వారా పరిస్థితులు మరింత దిగజారుతాయి. ఇదేవిధంగా అమెరికా, ఇంగ్లాండ్ హౌసీ యెమెన్ తెగలకు విరుద్ధంగా క్షేత్రాన్ని తెరిచినవి. ఈ విషయాలన్నిటి వలన ఈ యుద్ధం మరింత విస్తరించును. ప్రపంచ యుద్ధ లక్షణాలు ఇప్పుడు చాలా సమీపించాయని అనేక వ్యాఖ్యాతలు వ్రాస్తున్నారు. కావున చాలా దుఆలు చేయవలసిన అవసరమున్నది. అల్లాహ్ తఆలా మానవత్వానికి తెలివితేటలు, సద్బుద్ధి ప్రసాదించుగాక!

వీరితో పాటు గౌరవనీయురాలు అమతున్నసీర్ జఫర్ గారు భర్త హైదర్ అలీ జఫర్ గారు, గౌరవ నీయురాలు నసీమ్ అఖ్తర్ గారు భర్త హబీబుల్లాహ్ కాహ్‌లోన్ గారు, గౌరవనీయురాలు ముబారక బేగం గారు భర్త రషీద్ అహ్మద్ జమీర్ గారల సద్గుణాలను ప్రస్తావించారు. మృతులందరి క్షమాపణ, స్థాయి అంతస్తుల పెరుగుదల కొరకు హుజూరె అన్వర్ దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ
وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ
وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*